# మచ్చలేని నాయకుడు

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- పొంగులేటి పై ఆరోపణలను సరికాదు చైర్మన్ మోహన్ నాయక్



**కల్లూరు మార్చి 31 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మచ్చలేని నాయకుడని ఖమ్మం జిల్లా

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం | 1 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5







- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, గ్రామసభ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం

# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభల నిర్వహణ

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** "రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డుసభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ, ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, ఎమ్మెల్యే ల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు,

మిగతా 2 లో...

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీఓ యం.యర్రయ్య



2 లో...



# వామ్మో... మృత్యువు తీగలు

- ఇండ్ల మీద నుండి ప్రమాదకరంగా విద్యుత్ తీగలు
- గతంలో కరెంట్ షాక్కొట్టి బిడ్డతల్లి మృతి.. అయినా చలనం లేని అధికారుల వైఖరి..

**ఖమ్మం వైరా మార్చి 31 ప్రజా జ్యోతి** వైరా పురపాలక పరిధిలోని 18 వ వార్డు పల్లిపాడులో సుమారు 40 ఇండ్ల మీదుగా 11 పేస్ లైను ఉన్నది. ఈ లైన్ ద్వారా కొణిజెర్ల నుండి పల్లిపాడు, శాంతినగర్, కొత్తలంబాడి తండా, లాలాపురం, దిద్దుపూడి వార్డుల నివాసులకు విద్యుత్ సరఫరా అవుతుంది. ఓవర్ లోడ్ విద్యుత్ సప్లై అవుతున్న తీగలు కావడంతో

మిగతా 2 లో...

# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి...)
నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా,గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలని అన్నారు.జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత భీమా పథకం,ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు,ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు.సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు.గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.సీఎస్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు.గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు.గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ,వార్డు సభలలో ప్రజలకు వివరించా లని అధికారులకు సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. పట్టణాలలో జరిగే సభలకు స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయ ల క్ష్మి, అ ధికారులు, త దిత రులు పాల్గొన్నారు.




## వామ్మో మృత్యువ్ తీగలు

(మొదటి పేజీ తరువాయి...)


, దగ్గరగా ఉన్నా కూడా షాక్కొట్టే ప్రమాదం ఉంది. అయితే గత కొన్ని ఏళ్లుగా ఈ లైన్ కింద నలభై కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రతిరోజు భయంగానే జీవిస్తున్నారు వర్షాకాలంలో ప్రాణాలు అరి చేతుల్లో పెట్టుకొని బ్రతికే పరిస్థితి ఉన్నది. గాలిదుమ్ములు వచ్చినప్పుడు తీగలు ఒకదానికి ఒకటి రాసుకొని నిప్పులు చెలరేగి ఇండ్ల మీద పడుతున్నాయి. నివాస కుటుంబాలు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు గతంలో ఈ తీగల కింద ఉన్న కుటుంబంలో ఓ చిన్నపిల్ల తల్లి తడిబట్టలారేస్తుండగా, వరుసపు నీరు తీగల నుండి జాలువారి ఆ యువతకి షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన అప్పట్లో పెద్ద ఆందోళన లేపింది. అధికారులు విద్యుత్ లైన్ తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఏళ్లు గడుస్తున్న ఇప్పటికీ, విద్యుత్ లైను ఇళ్ళ మీద నుండి తొలగించి, మెయిన్ రోడ్డు పక్కనుండి వైరా వరకు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు మార్పు జరగలేదు. గత మున్సిపాలిటీ పాలనలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. చూస్తుండగానే ఐదేళ్లు గడిచిపోయాయి. ఇప్పుడు కొత్త పాలకవర్గం వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నచోట ఎక్కడైనా కరెంటు తీగలు అడ్డుగా వస్తే ఆ లైన్ ఎంత ఖర్చయినా, విద్యుత్తు సప్లై లైన్లు మార్చాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయితే 18వ వార్డులో ఒక ఇందిరమ్మ ఇంటి మీద నుంచి 11పేస్ లైను వచ్చింది. మంగళవారం విద్యుత్ అధికారులు ఆ ఇంటి వరకే తప్పించి మార్చటం జరిగింది మిగతా ఇళ్ళ మీద నుండి ఉన్న విద్యుత్ తీగలను యధావిధిగా ఉంచారు. ఎంతో ప్రమాదకరంగా ఇండ్ల మీద నుంచి ఉన్న విద్యుత్తు లైను వెంటనే మార్చాలని బాధిత కుటుంబాలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిత్యం ప్రమాదం పొంచి ఉన్న లైన్లను మార్చి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజా ప్రతినిధి 18 వ వార్డు కౌన్సిలర్ గోరంట్ల శ్రీదేవి పిచ్చారావు విద్యుత్ అధికారులను కోరారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

- ఎంపీడీఓ యం.యర్రయ్య.

**నేలకొండపల్లి, మార్చి 31 ప్రజా జ్యోతి:** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం,యర్రయ్య సూచించారు. మండలం లోని తిరుమలాపురం లోని అంగన్వాడీ కేంద్రం ను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. చిన్నారుల కు అందిస్తున్న పౌష్టికాహారం ను తనీఖీ చేశారు. అంగన్వాడీ టీచర్, ఆయా లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు అందించే పౌష్టికాహారం ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. చిన్నారులకు ఆటా. 'పాటలతో విద్య నేర్పించేందుకు కేంద్రాలు పని చేస్తున్నాయని అన్నారు. ప్రాథమిక విద్య కేంద్రాలు గా అంగన్వాడీలు పని చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం సర్పంచ్ కమదన ప్రవీణ్, అంగన్వాడీ టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)
రాజకీయాల్లో కుడి భుజంగా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకు రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీ పోటీ చేసిన ఒక్క స్థానానికే పరిమితమైందని గుర్తుంచుకోవాలని ముగ్గురు మంత్రులతో ఖమ్మం జిల్లా అభివృద్ధి పై పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఆరోపణలు సరి కాదని అన్నారు. పొంగులేటి రాజకీయాల రాకమునుపే రాఘవ కన్స్ట్రక్షన్ ప్రారంభించారని ప్రజా పాలనలో తన వంతు కృషి చేస్తున్న పొంగులేటి శ్రీనన్న పై రాజకీయ కక్షతో బురద చల్లుతున్నారని తప్పుడు ఆరోపణలను ముక్తకంఠంతో ఖండిస్తున్నాం అన్నారు. భూ దందా అంటే తెలంగాణ పరిచయం చేసింది బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ఫామ్ హౌస్ లో ఉంటూ రాష్ట్ర అభివృద్ధిలో భాగమైన మంత్రులపై విమర్శించడం తగదు అని ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని టిఆర్ఎస్ ఆరోపణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఖండించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లెల్ల కృష్ణారెడ్డి, పెద్ద బోయిన శ్రీనివాసరావు, శీలం కృష్ణారెడ్డి, ఖమ్మంపాటి వీరస్వామి, యాస శ్రీకాంత్, కొండలు, గురవయ్య, వెంకటేశ్వర్లు, అప్రోచ్, నాగరాజు, కౌన్సిలర్లు రాంబాబు, మహిళా కౌన్సిలర్లు రామ్ భాయ్, సుధారాణి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూము ఎత్తడంతో కాలనీలోకి నీళ్లు...

- చేపలు పట్టేందుకు చేసిన ప్రయత్నంతో నీటి వృధా..
- నిద్రమత్తులో సంబంధిత అధికారులు..





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఎదులాపురం మున్సిపాలిటీలోని ఎదులాపురంలో గల ఈదుల చెరువు నుంచి తూము ఎత్తడంతో కట్ట కింద ఉన్న కాలనీ వైపు మంగళవారం నీరు పోటెత్తింది. చేపలు పట్టేందుకు కొందరు తూము ఎత్తినట్టుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. నీరు ఉధృతంగా ప్రవహించడంతో కాలనీలోని బజార్లు జలమయం అయ్యాయి. దీంతో స్థానికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నీటి వృధాతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగడంతో కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై సిపిఐ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేపల కోసం ప్రజల తాగునీటి అవసరాలతో చెలగాటం ఆడొద్దని ఆయన హెచ్చరించారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కి సన్మానం

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** 14 సంవత్సరాలు కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా సేవలు అందించినందుకు గాను తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సేవలను గుర్తించి ఆయనకి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించినందుకుగాను వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి నీ మామునూరు మాజీ సర్పంచ్ మారాబత్తుల మోహన్ రావు మామునూరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సుధాకర్ రెడ్డి కి మంగళ వారం చిరు సన్మానం చేశారు జిల్లా ఉపాధ్యక్షుడు పదవి బాధ్యత అప్పగించినందుకు మల్లు బట్టి విక్రమార్క కి మామునూరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేసినారు కష్టపడి పని చేసినందుకు ప్రతిఫలం దక్కింది అని ప్రతి కార్యకర్త కార్యదీక్షతో పనిచేయాలని కష్టానికి తగ్గ ప్రతిఫలం ఈ విధంగా దక్కుతుందని సుధాకర్ రెడ్డి కి పదవి బాధ్యత అప్పగించినందుకువారు హర్షం వ్యక్తం చేసినారు



# గ్రామాలలో పౌరహక్కులపై అవగాహన సదస్సు

- అందరూ సమానమనే భావం కలిగి ఉండాలి తహశీల్దార్
- బలవంతునికి బలహీనునికి ఒకే హక్కు ఉంటుంది ఎంపీడీవో



**కల్లూరు మార్చి 31 : ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ, కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తహసిల్దార్ బ్రహ్మేశ్వర్ రావు ఎంపీడీవో డి చంద్రశేఖర్ పాల్గొన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రక్షణ భాగంగా మారుతున్న సమాజం దృష్ట్యా ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కలిగి కులం మాత ప్రాధమికంగా షెడ్యూల్ కులాలు ఎస్సీ ఎస్టీ బీసీలతో అందరూ సమానమనే భావంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎంపీడీవో మాట్లాడుతూ బావ స్వతంత్ర హక్కు స్వేచ్ఛ హక్కు బలవంతునికి బలహీనునికి ఒకే హక్కు ఉంటుందని అన్నారు. వ్యక్తికి మరొక వ్యక్తికి తెలిసి, తెలియక వివక్షత కొరపడకుండా వాటి నిర్మూలనకు అందరూ సమానత్వం ధోరణి కలిగి ఉండాలని అన్నారు. పౌర హక్కుల పై వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు పౌర హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యల గురించి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, గ్రామ సర్పంచ్ కాటంనేని విజయలక్ష్మి వెంకటేశ్వరరావు, వైస్ సర్పంచ్ పి. రాధాకృష్ణ, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, వల్లభనేని రవి, సెక్రటరీ లక్ష్మణరావు, జిపిఓ మహేష్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రామకృష్ణ బిసి హాస్టల్ వారెన్ వెంకటేశ్వరరావు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## తెదేపా కార్యక్రమాలకు తన వంతు సహకారం

- విగ్రహావిష్కరణలో నూ ముందడుగు




**బోనకల్ మార్చి 31(ప్రజా జ్యోతి )** పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలలో ఆంధ్రప్రదేశ్ (నాటి సమైక్యాంధ్ర) ప్రజల అభిమానాన్ని చూరగొని ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించిన స్వర్గీయ నందమూరి తారక రామారావుపట్ల, అతను ప్రవేశపెట్టిన సంస్కరణలు, ప్రజా సంక్షేమ పథకాల పట్ల ఆ ఎన్ఆర్ఐ యువకుడికి ఎనలేని మక్కువ. మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యువకుడు భాగం రాకేష్ కు ఆంధ్రుల ఆరాధ్య దైవంగా పేరొందిన స్వర్గీయ ఎన్టీఆర్ అంటే మక్కువ ఎక్కువ. నేటి వరకు అదే అభిమానాన్ని కొనసాగిస్తూ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాలుపంచుకుంటూ పార్టీ కార్యక్రమాలకు తన వంతు ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నారు. సోమవారం ఖమ్మంలో తెదేపా కార్యాలయానికి అవసరమైన సౌండ్ సిస్టం కోసం రూ,15 వేలు ఆర్థిక సాయంగా అందించారు. మూడు రోజుల క్రితం చొప్పకట్లపాలెంలో తన అభిమాన నేత ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు రూ,10 వేలు అందించారు. గతంలోనూ రాయన్నపేట, చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామాలలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలలోను పాల్గొని తనవంతు సహకారం అందించారు. స్వచ్ఛమైన, ఆదర్శవంతమైన రాజకీయాలకు నందమూరి తారక రామారావు నిలువెత్తు నిదర్శనమని భాగం రాకేష్ అభిప్రాయపడ్డారు.అదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ వంటి ప్రజా నాయకుల స్ఫూర్తితో యువత రాజకీయాల వైపు అడుగులు వేయాలని, నిస్వార్థమైన ప్రజాసేవకు బాటలు వేయాలని ఆయన కోరారు.

## ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులే మిన్న

- ♦ సాటి వారికి సేవ చేయటమే నా లక్ష్యం -బోయ ప్రసాద్







**వేంసూరు మార్చి 31 ప్రజాజ్యోతి** ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే మిన్న ఇదే అక్షరాల సత్యం డబ్బు ఉన్నప్పుడు సహాయం చేయటం చాలా గొప్ప విషయం కానీ లేని సమయంలో కూడా సహాయం చేయటం గొప్పవారి లక్షణం తనకంటూ ఎటువంటి ఆస్తి పాస్తులు లేకపోయినా సమాజానికి సేవ చేయటం తన లక్ష్యంగా ఎంచుకుని భరణిపాడు గ్రామంలో పాస్టర్ బోయ ప్రసాద్ ఆ గ్రామంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనల్ని పొందుతున్నాడు గత మూడు సంవత్సరాల నుండి తనకున్న దాంట్లో సహాయం చేస్తూ ప్రజలకు ఏదైనా చేయాలని ఆశయంతో ఆయన పని చేస్తున్నారు ఉన్నత చదువులు చదువుకొని కూడా ఎటువంటి ఉద్యోగాలు ఆశించకుండా సమాజానికి సేవ చేయడానికి గొప్ప మార్గం ఎంచుకొని భరణిపాడు గ్రామంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారు సేవ చేయటానికి ఉన్నత మార్గం దేవుని సేవే అని ఎంచుకొని దేవుని యొక్క అడుగుజాడల్లో నడుచుకుంటూ అనేకమందికి మాదిరిగా అనేకమందికి సహాయం చేస్తూ తన జీవితాన్ని గడుపుతున్నారు గ్రామంలోని వితంతులకు చీరలు అలాగనే వృద్ధులకు దుప్పట్లు పంచుకుంటూ తన ఉన్నత స్వభావాన్ని చాటుకున్నారు అంతకు ముందు గ్రామంలో త్రాగునీటి సమస్య ఉండంగా గ్రామంలో త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు బోరు బావి తవ్వించారు వేసవికాలంలో ప్రజల అవసరాలు దృష్టి మనసులో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేశారు ఇప్పుడు కొత్తగా యవనస్తులను ఉద్దేశించుకుని వారికి ఏదైనా ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఏమన్నా ఉపాధి కల్పించాలని ఆలోచన తో సోదరీమణులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు యవన స్త్రీలకు ఆరు కుట్టుమిషన్లు ఆయన పంపిణీ చేశారు సహాయం చేయటం గొప్ప భాగ్యమని ఎదుటివారికి సహాయం చేయడంలో నా ఆలోచనలు ఎప్పుడూ ఉంటాయని ఏదైనా తనకున్నప్పుడు తనకున్న దాంట్లో అనేకులు సహాయపడటానికి ఎప్పుడూ ముందుంటానని చెప్పారు దేవుని కృపలో నేను సంతోషంగా ఉండాలని నాతో పాటు అందరికి సంతోషం కలగాలని సమాజం బాగుండాలంటే అందరూ సంతోషంగా ఉండాలని చెప్పికొచ్చారు పేదలకు అవసరమైన విషయంలో తనకున్న దాంట్లోనే ఏదో కొంత సహాయం చేస్తే తనకు ఆ రోజు ఆనందంగా ఉంటుందని చెప్పుకొచ్చారు అందరూ బాగుండాలని అందులో నేను కూడా ఉండాలని ఆయన మీడియా ముందు చెప్పుకొచ్చారు

## వైస్ చైర్మన్ ఆదేశాలతో 9వ వార్డులో పారిశుద్య పనులు



**ఖమ్మం వైరా మార్చి 31 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో పారిశుద్య పనులు వేగంగా జరుగుతున్నాయి. వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆదేశాలతో మంగళవారం కార్మికులు స్థూపం బజార్ నుండి వీధుల్ని శుభ్రం చేస్తూ, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దటంలో పాలకవర్గం తలామునకలైంది. సంతోష్ వార్డులో ముది గొండ మహేష్ దగ్గర ఉండి కార్మికులతో పనిచేయించారు.

## కృష్ణను పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డుకు చెందిన మున్సిపల్ ఎలక్ట్రిషన్ వర్కర్ కామల్ల కృష్ణను ఏఐటీయూసీ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఇటీవల స్తంభంపై ఎలక్ట్రిషన్ పనిచేస్తుండగా అక్కడి నుంచి జారి కిందపడి చేయి విరిగిన నేపథ్యంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .. కృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు ఖమ్మం నగర కార్పొరేటర్ బి.జి. క్లెమెంట్, ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు , 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు, ఏఐకేఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్,తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టార్ట్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నకిరే కంటి కృష్ణ , ఖమ్మం నగర కార్యదర్శి నాగేంద్రబాబు, ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు అనుముల నరేందర్ రెడ్డి, యువజన సంఘం సభ్యుడు మిరియాల నరుణ్ తేజ్ పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణకు గడువు పొడిగింపు

- ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు
- ఏప్రిల్ 8 వరకు ఆన్‌లైన్ నమోదు గడువు
- ఎస్సీ యాక్షన్ ప్లాన్ పథకాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక షెడ్యూల్డ్ కులాల అభ్యర్థుల కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 క్రింద బ్యాంకు లింకేజీతో ఆర్థిక మద్దతు, బ్యాంకు లింకేజీ లేని పథకాలను కల్పించేందుకు ఫేజ్-1, ఫేజ్-2లకు సంబంధించిన ఆన్లైన్ నమోదు గడువును ఏప్రిల్ 8 వరకు పొడిగించినట్లు ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు (tsobmms.cgg.gov.in) వెబ్ సైట్ ద్వారా ఏప్రిల్ 8 లోపు తప్పనిసరిగా ఆన్లైన్‌లో నమోదు చేసుకొని, నమోదు చేసుకున్న దరఖాస్తుకు సంబంధిత పత్రాలను జతచేసి ఎంపీడీఓ,మునిసిపల్ కార్యాలయంలో సమర్పించాలని, గడువు లోగా సమర్పించని దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోబడవని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల ఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సి కార్పొరేషన్ ఇడి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్,హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు.విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందం గా భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన కె . కోడెత్రాచు,ఎస్ ఐ ఎస్.కె. మదార్, ఎస్ ఐ జి . భీమా,ఎస్ ఐ బి. పుల్లారావు,ఎస్సై వి.వి. చార్యులు,ఏఎస్ఐ బి. హరిబాబు,ఏ ఆర్ ఎస్ ఐ వి . బాబు రెడ్డి, హెచ్ సీ వై జాన్ హోంగార్డ్ ఈ కార్యక్రమం లో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హోంగార్డు అధ్యక్షులు బంకా శ్రీను, కంపెనీ కామాండర్ ఇ .వెంకటేశ్వర్లు, డి రమేష్, డి రవి ,సిహెచ్.నాగరాజు,నాగరాజు పాల్గొన్నారు.

# భట్టి కుమారుడి వివాహ విందుకు పాత్రికేయులకు ఆహ్వానం

- **ఆహ్వాన పత్రికను అందించిన డి సి సి మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



**కారేపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య – సాక్షి దంపతుల వివాహ అనంతర వేడుకలు ఏప్రిల్ 5 ఆదివారం ఖమ్మం నగర సమీపంలో గల ఎస్సార్ గార్డెన్ దగ్గర లో గల ఖాళీ స్థలం లో ఏర్పాటు చేశారు. దీనికి గాను సింగరేణి మండల పాత్రికేయమిత్రులను, ప్రజా ప్రతినిధులను, మండల నాయకులను, కాంగ్రెస్ పార్టీ అభిమానులను ఆహ్వానిస్తు, భట్టి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆహ్వాన పత్రికను అందజేసి, అందరూ విచ్చేసి వధూవరులను ఆశీర్వదించవలసిందిగా కోరారు .ఈ కార్యక్రమం లో పరస ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు అడ్డగోడ ఐలయ్య, మండల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల సర్పంచ్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు వారి వివాహ రిసెప్షన్ ఆహ్వానాన్ని అందజేస్తున్న సర్పంచ్ పరమేశ్వరి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం లో ఏప్రిల్ 05 తేదీన జరిగే తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క నందిని ల తనయుడు సూర్య విక్రమాదిత్య–సాక్షి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి గ్రామం నుండి అందరిని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్న రామన్నపాలెం సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తల్లపురెడ్డి బాలాజీ రెడ్డి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి వార్డు మెంబర్ బొబ్బిళ్ళ పాటి పుల్లయ్య బలవంతపు సావిత్రి మేస్త్రి సామ్సన్ కనకరత్నం కొత్తపల్లి ఏసమ్మ బల్లెపోగు పుల్లమ్మ కోట సంధ్య ప్రమీల మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గట్టయ్య సెంటర్ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ ఎదురుగా ప్రాణసంకటంగా మారిన 70mm రాడ్లతో తయారుచేసిన ఇనుప కంచెలు

- **అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** నగరంలోని గట్టయ్య సెంటర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఎదురుగా జరుగుతున్న సైడ్ కాలువ నిర్మాణ పనులు స్థానిక వాహనదారులకు, పాదచారులకు ప్రాణసంకటంగా మారాయి. కాలువ నిర్మాణం కోసం సిద్ధం చేసిన 70 ఎంఎం రాడ్లతో కూడిన భారీ ఇనుప బుట్టలను (Mesh/Cages) వర్కర్లు ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేకుండా రోడ్డుపైనే వదిలేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదకర స్థితి: ప్రధాన రహదారిపై ఎటువంటి సిగ్నల్స్ లేదా సూచికలు లేకుండా ఈ ఇనుప రాడ్ల బుట్టలను వదిలివేయడం వల్ల రాత్రి సమయాల్లో ప్రయాణించే వాహనదారులకు అవి కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పాదచారుల ఇబ్బందులు: నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో కాలినడకన వెళ్లే ప్రజలు సైతం ఈ రాడ్ల వల్ల తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వర్కర్ల నిర్లక్ష్యం వల్ల ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు.ముందస్తు జాగ్రత్తల కరువు: సాధారణంగా ఇలాంటి పనులు జరిగేటప్పుడు రేడియం స్టిక్కర్లు లేదా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ, ఇక్కడ అలాంటి కనీస జాగ్రత్తలు పాటించకుండానే రోడ్డును ఆక్రమించి పనులు కొనసాగిస్తున్నారు.అధికారుల తక్షణమే సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి, రోడ్డుపై అడ్డంగా ఉన్న ఇనుప



రాడ్లను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్లు,వర్కర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# మానవత్వానికి మారుపేరు యలమందల జగదీష్

- **ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వానికి మారుపేరుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం, 1వ డివిజన్ లో మంగళవారం బోడ నాగేశ్వరరావు (చిన్న), బోడ ఉమ అనారోగ్యంతో మరణించి అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి,ఇరువురి కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి జగదీష్ మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ..పేదవారికి,ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు. మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం,జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, జగదీష్ యువసైన్యం మంచాల నాగ, తోట సతీష్, ఆంగోతు కిషోర్, కంచర్ల శేఖర్, పందుల కార్తిక్, ఉప్పెర్ల ఉదయ్, కొండా రాకేష్, బొమ్మకంటి జగదీష్, లింగనబోయిన నవదీప్, మంచాల రాజు, లింగనబోయిన హేమంత్, మల్లు భరత్, రాగం పండు,వనపర్తి ఉదయ్, తేజావత్ బాలకృష్ణ, కుమ్మరకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల జీతాలు చెల్లించాలి సిపిఎం పార్టీ డిమాండ్

**కల్లూరు మార్చి 31: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలల జీతాలు చెల్లించాలని సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గం సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు డిమాండ్ చేశారు. మాది ప్రజా ప్రభుత్వం, ఈరాష్ట్రంలో ఏఒక్కరికి కష్టం కలిగినా అది నాకష్టంగా ఉంటుందని స్వయంగా చెప్పిన ముఖ్యమంత్రికి మున్సిపల్ కార్మికులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మంత్రులు, శాసనసభ్యులు ప్రతినెలా జీతాలు తీసుకోవడం లేదా అని ప్రశ్నించారు. పాశుధ్య కార్మికుల గోస ప్రభుత్వానికి ఎందుకు అంత చులకన అని ప్రశ్నించారు. ఎండనక,వాననక పని చేసినా దయలేకపోడం దారుణమని అన్నారు. కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల తరపున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల 750 రూపాయలు ఇవ్వాలని. భీమా సౌకర్యం కల్పించాలని, మాస్కులు,గ్లౌజులు,



యూనిఫామ్ ఆరోగ్యానికి సంబంధించిన అన్ని సౌకర్యాలు కల్పించాలని, అనివార్యకారణాలవల్ల కార్మికులు చనిపోతే 20లక్షల రూపాయల భీమా ఇవ్వాలని, అంత్యక్రియలకు 20వేలరూపాయలుఇవ్వాలి.కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలి, వారాంతపు సెలవులు, పండుగలు జాతీయ సెలవు దినాలలో అదనపువేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ కు,మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ 12 వార్డు కౌన్సిలరు షేక్ ఇస్మాయిల్, బీఆర్ ఎస్ నాయకులు దార్ల నరసింహారావు, సీఐటీయు నాయకులు మీనుగు క్రిష్ణ, వేల్పుల రామారావు, రెడ్డిచర్ల సునిల్, మున్సిపల్ కార్మికులు జయమ్మ,బొల్లం మల్లికార్జున్, సుధాకర్, బొడ్డు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రాహీం ఉద్యోగ విరమణ వేడుక కు హాజరై శుభాకాంక్షలు తెలిపిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు





**మధిర ప్రజా జ్యోతి** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాటూరు నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, టీఎస్ యుటిఎఫ్ మధిర మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం ఉద్యోగ విరమణ వేడుక మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని ఉద్యోగ జీవితంలో ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం, ఉపాధ్యాయ సమస్యల కోసం పనిచేసే సంఘం బాధ్యుడి గా ఇబ్రహీం సేవలు విశిష్టమైనవని, తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో గ్రామస్తుల ఉపాధ్యాయుల విద్యార్థుల మన్ననలను పొందారని ఈ సందర్భంగా కొనియాడారు. ఇబ్రహీం ఉద్యోగ విరమణ ప్రభుత్వ విద్యారంగానికి కాకుండా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కు తీరని లోటని వారు అన్నారు. ఉపాధ్యాయ సంఘం లో చురుకైన కార్యకర్తగా మధిర మండల ఉపాధ్యక్షులుగా పని చేస్తూ సంఘం అభివృద్ధి కోసం మధిర మండలంలో విశేషంగా కృషి చేశారని వారన్నారు. పాఠశాలల మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం ఇబ్రహీం అనుసరించిన విధానాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు. సన్మాన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ఇన్చార్జి షేక్ నాగూర్ వలి, టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి వి రాంబాబు, జిల్లా కార్యదర్శులు షేక్ ఉద్దండు షరీఫ్ , పి సురేష్, ఏ కోటేశ్వరరావు, జి రామకృష్ణ, ఏ వినోద్ రావు, మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి నాగరాజు, ఈ వీరయ్య, మహమ్మద్ రఫీ, కాజా సునీత, బి. చెన్నయ్య జిబిఎం ఎస్ రాణి, పూర్వ నాయకులు జి రాజశేఖర్, ఎన్ వీరబాబు, ఆర్.లక్ష్మణ్ రావు, బొబ్బిళ్ళ పాటి రమేష్ బాబు లంకా నాగేశ్వర రావు ఎర్రుపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంచర్ల శ్రీనివాస రావు నంద్రు వెంకటేశ్వరరావు, టిపిపిఆర్ఏ నాయకులు మీరా ఖాన్

మాటూరు, మాటూరు పేట,ఖాజీపురం గ్రామ పెద్దలు, మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టి ఆర్ టి యు సీనియర్ సభ్యులు ఏసు పాదం కి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన మధిర పిఆర్టియునాయకులు



**మధిర ప్రజా జ్యోతి** పి ఆర్ టి యు సీనియర్ సభ్యులు లో వివిధ హోదాల్లో పని చేసి సంఘం ఎదుగుదలకు కృషి చేసిన జిహెచ్ఎస్ సిరిపురం లో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ పనిచేసిన ఎం ఏసు పాదం మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు ఈ సందర్భంగా ,, పి ఆర్ టి యు జిల్లా, మధిర మండలశాఖ ఆధ్వర్యంలో ఘనం గా సత్కరించారు. సిరిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సన్మాన కారుక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ స్నేహశీలి, మిత్రులు ఏసుపాదం వృత్తి పట్ల నిబద్ధత, అంకిత భావం తో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాల్లోకి తీసుకెళ్లారని టిఆర్టియు సంఘ ఎదుగ దలకు ఎంతో కృషి చేసారని పేర్కొన్నారు. వారికి పిఆర్టియు జిల్లాశాఖ, మధిర మండల శాఖల పక్షాన ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వారి భావి జీవితం సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో నాయకులు పిల్లి నరసింహా రావు డిశ్యామలరావు ఆర్వి సత్యానారాయణ జి.రామ చంద్రారెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు

# పాటిమీదగుంపు లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**కారేపల్లి, మార్చి 31,ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం పాటిమీద గుంపు గ్రామపంచాయతీలో మంగళవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ గుగులోతు సుజాత ప్రారంభించారు ఎన్ఆర్ఈజీఎస్ లో మంజూరైన రూ 3 లక్షలతో బచ్చలి బుజ్జమ్మ ఇంటి నుండి భాస్కర్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులను చేపట్టినట్లు సర్పంచ్ సుజాత సంతోష్ తెలిపారు. గ్రామపంచాయతీలో ప్రాధాన్యత క్రమంలో పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సహకారాలతో చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంజుల, వార్డ్ సభ్యులు విజయ, ఈసం రమేష్, నాయకులు బాలకృష్ణ, సంతోష్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సాలార్ షరీఫ్ సేవలు అమోఘమైనవి

- **ఘనంగా సన్మానించిన ఐ .ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, పిట్ సెక్రటరీ సీతారామరాజు**

**సత్తుపల్లి మార్చి31(ప్రజా జ్యోతి)** జేవిఆర్ ఓసి లో 27 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకొని మంగళవారం పదవి విరమణ పొందుతున్న సాలార్ షరీఫ్ ఇపి ఆపరేటర్ సేవలు అమోఘమని ఐ.ఎన్.టి యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అన్నారు. ఆయన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, వారి బృందం తో కలిసి సాలార్ షరీఫ్ ను ఘనంగా సన్మానించినారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబం అంతా కూడా మంచి స్థానంలో స్థిరపడ్డారు. సింగరేణిలో మంచి పేరు కలిగి, నిబద్ధతతో పనిచేసే వారని, పని విషయంలో కానీ,తన వ్యక్తిగత విషయంలో గాని, ఎటువంటి రీమార్క్ లేకుండా చాలా సంతోషంగా పదవి విరమణ పొందుతున్నందుకు వారి శేష జీవితం, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని వారిని వారి కుటుంబ సభ్యుల ను ఆ భగవంతుడు ఎల్లవేళలా తోడు ఉండి,కాపాడాలి అని అని కోరారు.ఈ కార్యక్రమం లో డి.ఎల్.ఆర్ ఇంచార్జి మురళి కృష్ణ, అసిస్టెంట్ పిట్




సెక్రటరీ శ్రీధర్, సురేష్, కిషన్ రావు, ఐ వి రెడ్డి, కల్లూరి నరేందర్, ఖాజా,చంద్రశేఖర్,చంద్ర మౌళి,గాలి వెంకటేష్,జనగాం శ్రీనివాస్,రాము,లింగమూర్తి, ఇక్బాల్, సుదర్శన్, కొమరయ్య,సది, శ్రీనివాస చారి,చెరుకు రాజు, గౌస్, శ్రీనివాస్,రాజు,అశోక్ నాయకులు కార్యకర్తలు, డి ఎల్ ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల పోతురాజు పుస్తకానికి రాష్ట్ర స్థాయి పురస్కారం



**సత్తుపల్లి మార్చి31(ప్రజా జ్యోతి)** నాన్నే నాహీరో కథల పుస్తకాన్ని రాసి బాల సాహిత్యకారునిగా పలువురి ప్రశంసలు పొందిన సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థికి రాష్ట్రస్థాయి పురస్కారం లభించింది. ఈ సమాచారాన్ని తెలుగు సాహితీ వనం నిర్వాహకులు శాంతికృష్ణ ద్వారా తమకు సమాచారం అందినట్లు గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు మంగళవారం పత్రికలకు తెలియచేసారు.ఎం.ఎల్.ఎస్.స్నిగ్ధారెడ్డి బాలసాహిత్య పురస్కారం–2026 కొరకు ఆ సంస్థ బాల సాహిత్య పుస్తకాలను ఆహ్వానించగా మొత్తం 95 పుస్తకాలు పరశీలన నిమిత్తం ఆ సంస్థకు అందాయి.వాటిలో రెండు పుస్తకాలు మాత్రమే రాష్ట్ర స్థాయి బహుమతికి ఎంపిక అయ్యాయి.ప్రముఖ బాల సాహిత్య కారులు వడ్డేపల్లి వెంకటేష్ రాసిన పిల్లల జాబిల్లి కథల పుస్తకం ఒకటి కాగా సత్తుపల్లి విద్యార్థి ఆవుల పోతురాజు రాసిన నాన్నే నాహీరో రెండవ పుస్తకంగా ప్రోత్సాహక బహుమతికి ఎంపిక అయింది.జులై నెలలో హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో పోతురాజు ఈ పురస్కారం అందుకోనున్నారు. సత్తుపల్లి విద్యార్థి పోతురాజు రచనకు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించడం పట్ల సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ హర్షం వ్యక్తం చేసారు.పోతురాజుకు దక్కిన ఈ బహుమతి సత్తుమండలానికి దక్కిన గౌరంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వర రావు, సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే సోందు,తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి అభినందనలు తెలియచేసారు.ప్రస్తుతం పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న ఆవుల పోతురాజు మాట్లాడుతూ తనకు ప్రోత్సాహక బహమతి లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చదువుతో పాటు రచనా వ్యాసంగాన్ని కూడా కొనసాగిస్తానని తెలిపారు.




# అంగనవాడి ద్వారా అందించే పోషకాహారం తినాలి

- **సిడిపిఓ ఎన్ దయామని**



**కారేపల్లి, మార్చి 31, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం లోని విశ్వనాథపల్లి సెక్టార్ అంగన్ వాడి టీచ్చర్ల అందరికీ సెక్టార్ రివ్యూ మీటింగ్ మంగళవారం సెక్టర్ సూపర్వైజర్ రాధమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఎన్ . దయా మణి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్ర పరిధిలో ఉన్న మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడి సెంటర్ కు హాజరు కావాలని, గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో భోజనం చేయాలని హాజరు శాతం పెంచాలని అంగన్వాడీ టీచర్లకు సూచనలు ఇచ్చినారు. ప్రీ స్కూల్ కి హాజరు కాని పిల్లల ఇండ్లను గృహ సందర్శన చేసి ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి గర్భిణీ బాలింతలకు పోషకాహారంపై అవగాహన కలిగించాలని తెలిపారు. హాజరు శాతం 80 నుంచి 90శాతం వరకు ఉండాలని హాజరు తక్కువగా ఉన్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.